RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ ఆదివారం 22.02.2026 సంపుటి : 03 సంచిక :79 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sunday 22.02.2026 Volume: 03 Issue 79 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## ఏఐపై ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం

### 85కు పైగా దేశాలు సంతకం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కృత్రిమ మేధ(ఏఐ) ప్రభావంపై రూపొందిన 'ఢిల్లీ డిక్లరేషన్'ను 85కి పైగా దేశాలు ఆమోదించాయి. సామాజిక శ్రేయస్సు, మనిషి మూలధనంగా ఏఐ వ్యవస్థల వాడకం ఉండాలని 'ఢిల్లీ డిక్లరేషన్' పిలుపునిచ్చింది. ఈయూ, యూఎస్, యూకే సహా 85కి పైగా దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఢిల్లీ తీర్మాన ప్రకటనపై సంతకాలు చేసినట్టు విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలి పింది.'కృత్రిమ మేధ (ఏఐ) ఆగమనం అంతర్జాతీయంగా పరస్పర సహకారం, ఆయా దేశాల్లోని భాగస్వాములు కలిసి పని చేయడాన్ని గుర్తు చేస్తున్నది. మనుషులే దానికి ప్రధాన పెట్టుబడి. ఏఐ విశ్వసనీయత, ఏఐ వ్యవస్థల శక్తి సామర్థ్యం, ఏఐ సైన్స్ వాడకం, ఏఐ వనరుల ప్రజాస్వామీకరణ మొదలైన వాటికి ఈ సదస్సు పిలుపునిస్తుంది' అని డిక్లరేషన్ పేర్కొన్నది.



## దేశంలో 32 ఫేక్ యూనివర్సిటీలు

**జాబితా విడుదల చేసిన యూజీసీ**

**న్యూఢిల్లీ:** దేశంలో అర్హత లేని ఫేక్ యూనివర్సిటీలు 32 ఉన్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించింది. ఆ యూనివర్సిటీల జాబితాను శనివారం తాజాగా విడుదల చేసింది. వీటిలో చదివే, చదవాలనుకొనే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేసే యూజీసీ దేశంలో కొనసాగుతున్న యూనివర్సిటీల అర్హతలపై సమీక్ష చేస్తుంది.యూజీసీ చట్టం ప్రకారం అర్హత లేని యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలు, పీజీలు చెల్లవు. తాజా జాబితా ప్రకారం ఏపీలోని గుంటూరులో ఉన్న క్రిస్ట్ న్యూ టెస్ట్‌మెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖ పట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియాలు నకిలీవి. రాష్ట్రాల వారీగా చూస్తే ఢిల్లీలో 12, యూపీలో 4, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో రెండు చొప్పు నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్టు తేలింది.

### హీలింగ్ క్యాపిటల్‌గా

## హైదరాబాద్

**డేటా సైన్స్, డిజిటల్ ఆవిష్కరణలతో 'హెల్త్ కేర్' అనుసంధానం**

**సైన్స్, డేటా, హ్యూమానిటీ కలిసి పనిచేస్తేనే సమాజానికి మేలు**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**జనోదయ : హైదరాబాద్:**

ఫార్మా రాజధానిగా అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతున్న హైదరాబాద్‌ను హీలింగ్ క్యాపిటల్ గా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా, అవకాశాలను అందిపు చ్చుకునేలా హెల్త్ కేర్‌ను... డేటా సైన్స్, డిజిటల్ ఆవిష్కరణలతో అనుసంధానించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. లండన్ కేంద్రంగా పనిచేసే PHUSE' ఆధ్వర్యంలో PHUSE APAC Connec 2026' పేరిట హెచ్ఐసీసీలో నిర్వహించిన సదస్సులో క్లినికల్ రీసెర్చ్, డేటా సైన్స్ అనుసంధానంపై దేశ, విదేశాల నిపుణులు మేథోమథనం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన ఈ కాన్ఫరెన్స్ ముగింపు వేడుకకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... హెల్త్ కేర్ భవిష్యత్తు రాబోయే రోజుల్లో క్లినికల్ సైన్స్, ఏఐ, రియల్ వరల్డ్ ఎవిడెన్స్ మేళవింపుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యంగా క్లినికల్ రీసెర్చ్ లో విప్లవాత్మక మార్పులొస్తాయని, టెక్నాలజీ కీలక పాత్ర పోషించబోతుందన్నారు. ఇలాంటి తరుణంలో అందుకు అవసరమైన ఎకో సిస్టంను ఇప్పటి (మిగతా5లో..)

# సీతయ్య..ట్రంప్

## ఎవరి మాటా వినరు..



- టారిఫ్‌లపై మారని డోనాల్డ్ ట్రంప్ తీరు
- సుప్రీం కోర్టుపై కయ్యానికి కాలు
- తొలుత 10..ఆపై కొన్ని గంటలకే 15 శాతానికి పెంపు ప్రకటన
- తక్షణం అమలులోకి అన్న అగ్ర దేశాధి నేత
- సుప్రీం కొట్టివేత తీర్పును క్షుణ్ణంగా పరిశీలించామని వెల్లడి

5లో..

**సుప్రీం కోర్టుతో బస్తీమే సవాల్ అన్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాలు దువ్వుతున్నారు. దిగుమతి సుంకాలు చట్ట విరుద్ధమంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా ట్రంప్ వైఖరి మారలేదు. 'మీరిచ్చిన తీర్పు నన్నేమీ చేయలేదు' అన్న తీరులో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చిన కొన్ని గంటల్లోనే పలు దేశాలపై 10 శాతం ప్రపంచ సుంకం విధిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన ఆయన తాజాగా దాన్ని 15 శాతానికి పెంచుతున్నట్టు తెలిపారు.**

### పరిణామాలను అధ్యయనం చేస్తున్నాం : భారత్

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను చట్టవిరుద్ధమని కొట్టివేస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై భారత ప్రభుత్వం ప్రాథమికంగా స్పందించింది. వాటి పర్యవసానాల కోసం పరిణామాలను అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ శనివారం తెలిపింది.

### మార్చి 31లోగా

## దేశంలో నక్సలిజం అంతం

**మంత్రి అమిత్ షా**

**గౌహతి:** మార్చి 31 లోగా దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. 87వ సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఆయన చెప్పారు. అక్కడ రాళ్లు రువ్వే ఘటనలు సున్నాకు పడిపోయినట్లు వెల్లడించారు. మణిపూర్‌లోనూ వర్గ హింసను ఆ దళాలు కట్టడి చేసినట్లు చెప్పారు. కేవలం మూడేళ్లలో మావోయిస్టుల వెన్ను విరిచినట్లు సీఆర్పీఎఫ్‌ను మంత్రి షా కీర్తించారు. సీఆర్పీఎఫ్‌పై నమ్మకంతో కాన్ఫిడెంట్‌గా చెబుతున్నానని, దేశంలో 2026 మార్చి 31వ తేదీ వరకు నక్సల్ సమస్యను నిర్మూలించనున్నట్లు షా తెలిపారు. ఛత్తీస్‌ఘఢ్-తెలంగాణ బోర్డర్‌లో ఉన్న కర్రెగుట్టలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌ను చేపట్టిన దళాలపై మంత్రి షా ప్రశంసలు కురిపించారు. ఆ ఆపరేషన్‌లో గత ఏడాది ఏప్రిల్, మే మధ్య కాలంలో 31 మంది నక్సల్స్ మరణించారు. సుమారు 46 డిగ్రీల ఎండలో ఆ ఆపరేషన్ చేపట్టినట్లు చెప్పారు. నక్సల్స్ ఆధీనంలో ఉన్న ఆ కొండల్ని విముక్తి చేసేందుకు కేంద్ర రిజర్వ్ పోలీసులు దళాలు అత్యంత ధైర్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు.పదేళ్ల క్రితం దేశంలో మూడు అతిపెద్ద హాట్‌స్పాట్ కేంద్రాలు ఉండేవని, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, ఈశాన్యంలో చొరబాటులు, ఛత్తీస్‌ఘఢ్



అడవుల్లో నక్సలిజం పెద్ద సమస్యగా ఉండేవని, కానీ ఇప్పుడు ఆ ప్రాంతాలు ప్రగతి, శాంతికి సంకేతంగా మారాయన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 700 మంది సీఆర్పీఎఫ్, నక్సల్ ప్రాంతాల్లో 780 మంది, జమ్మూకశ్మీ ర్‌లో 540 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు మంత్రి వెల్ల డించారు. వీరి త్యాగాల వల్ల ఒకప్పుడు హింసకు కేంద్ర బిందువులైన ఆ ప్రాంతాలు ఇప్పుడు శాంతియుతంగా మారాయన్నారు.

## సఫారీలతో సై

**నేడు భారత్‌తో సూపర్-8 పోరు**

**టీ20 ప్రపంచకప్ టోర్నీ**



5లో..

**ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఆదివారం మొతెరా స్టేడియం వేదికగా టీమ్ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య సూపర్-8 మ్యాచ్ జరుగనుంది**

### పరువు నష్టం కేసులో

## రాహుల్‌గాంధీకి ఊరట

**బెయిల్ ఇచ్చిన భివాండీ కోర్టు**

పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఊరట లభించింది. మహారాష్ట్రలోని భివాండీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మహాత్మాగాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని 2014లో రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆరెస్సెస్ కేసు వేసింది.మహారాష్ట్రలోని భివాండీ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. శనివారం జరిగిన విచారణకు రాహుల్ గాంధీ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ పా



ల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక సంఘ్ హస్తం ఉందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. దాంతో రాహుల్ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ.. అప్పట్లో సంఘ్ కార్యకర్త రాజేష్ కుంటే మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదుచేశారు. ఆ కేసు విచారణలో ఇప్పుడు రాహుల్‌గాంధీకి బెయిల్ మంజూరయ్యింది.

# అంధ విద్యార్థులకు విరాళం

**అంధ పాఠశాల విద్యార్థులకు విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు ఒక లక్ష 13 వేల రూపాయలు సేకరించి విరాళం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) ఫిబ్రవరి 21**

హైదరాబాదులోని సోచ్ ఫౌండేషన్ వారి ఇట్రాడో అంధుల పాఠశాలకు విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు 1లక్ష 13 వేల విరాళాన్ని అందజేసినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. ఈ సందర్భంగా సోచ్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ.. తాము గుడ్డి వారిని ఆదరిస్తూ.. తమ పాఠశాలలో వారికి బ్రెయిలీలిపితో పాటు, క్రీడలు, సంగీతం, నాట్య కళల్లో శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించడం గర్వనీయం. సమాజంలో పుట్టు గుడ్డి వారు నిరాదరణకు గురవడం మనకు తెలిసిందే. కానీ వారిని మేము అక్కున చేర్చుకుని వారిలోని నైపుణ్యతను గుర్తించి వారికి తర్ఫీదును ఇస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం దేవుడిచ్చిన అందమైన కళ్ళు గలవారు ముఖ్యంగా విద్యార్థులు చూపును కోల్పోవడం బాధ కలిగిస్తుందని వారు ఆవేదనను వెలుబుచ్చారు. దీనికి కారణం తల్లిదండ్రులు తమ ఐదుసంవత్సరాల లోపు చిన్నారులకు భోజనం చేస్తున్న సమయంలో ఏడవకుండా మొబైల్ ఫోన్లను అత్యధికంగా ఇవ్వడమే ప్రధాన కారణంగా తెలియజేశారు. తర్వాత 6 నుండి 15 సంవత్సరాల లోపు విద్యార్థులు ఆటపాటల్లో కాకుండా ఫోన్లతో కాలక్షేపం చేయడం, వాటిలో క్రీడలు తదితర విషయాలను అధికంగా చూడడం ప్రధాన కారణంగా తెలియజేశారు. ఫోన్లను, టీవీలను పిల్లలు అధికంగా చూడడం వలన కంటిలోని రెటీనా క్షీణించి, కంటి నరాలు పాడయిపోయి శాశ్వతంగా చూపు కోల్పోతుందని వారు తెలిపారు. బంగారు భవిష్యత్తు గల ఇలాంటి పిల్లలు తమ అంధ పాఠశాలలో చేరడం బాధ కలిగిస్తుందని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఇలాంటి విషయాలు పిల్లలకు తెలియజేయాల్సిన తల్లిదండ్రులు సైతం మొబైల్ ఫోన్లతో గడపడం బాధాకరమని వారు తెలిపారు. దయచేసి తల్లిదండ్రులు తమ పిల్లలకు మొబైల్ ఫోన్ల నుంచి దూరంగా ఉండాలని, వారితో స్నేహం చేస్తూ ఫోన్, టీవీ తదితర వాటిని అధికంగా చూడడం వలన జరుగు నష్టాలను వివరించి చెప్పా లని, తద్వారా మన అందమైన కళ్ళను కాపాడుకోవచ్చని, కళ్ళు లేనిదే ఈ అందమైన సృష్టిని మనం వీక్షించలేమని, తమ తల్లిదండ్రుల ను సైతం కళ్ళతో చూడలేరని తమ తమ పిల్లలకు విడమరిచి చెప్పాలని విన్నవించుకున్నారు. ఆ భగవంతుడు కల్పించిన చూపును కాపాడుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లను అత్యధికంగా వాడడం వల్ల రేడియేషన్‌తో మెదడులోని నరాలు క్షీణించి, మెదడు మొద్దు బారిపోయి అనేక మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని వారు తెలియజేశారు. తమ పాఠశాలకు విజ్ డమ్ విద్యార్థులు 1 లక్ష 13 వేల విరాళాన్ని సేకరించి అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పాఠశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, సేవా గుణం లో సైతం ముందు ఉండడం గర్వనీయమని వారు తెలియజేశారు. ప్రతీ సంవత్సరం మా అంధ పాఠశాలకు విరాళాలు అందిస్తూ మీలాంటి వారికి మేమున్నామనే భరోసాను కల్పించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఆ భగవంతుడు పిల్లలకి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, బంగారు భవిష్యత్తునిస్తున్న ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ఎల్లవేళలా ఆయురారోగ్యాలు కల్పించా లని, ఇట్రాడో పాఠశాల విద్యార్థులు మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాం డెంట్ జహంగీర్, అకాడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, వీరభద్రయ్య, హారిక, ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, పృద్వి, అరుణ, యాస్మిన్‌లతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## భక్తుల మెరుగైన సౌకర్యాలకు

# అదనపు నిధులకు కృషి

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**జనోదయ, భూపాలపల్లి, ఫిబ్రవరి 21:**

కొడవటంచ దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసిందని, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సభాపతి మాట్లాడుతూ...మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవవందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనా రాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ... దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యత కు ప్రతీకలని తెలిపారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ చైర్మన్ సంపత్ రావు,ఈఓ మహేష్, సర్పంచులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలి

**-మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ -**

**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 21:**




విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాల ను నిర్దేశించుకుని లక్ష్యసాధన కు నిర్విరామంగా కృషి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ కోరారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన 10 వ తరగతి, ఇంటర్, విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం అధ్యయనం చేయాలన్నారు. అధ్యయనం ద్వారా విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకుంటారని అన్నారు. నిరంతర అధ్య యనం విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు దృష్టి సారించి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలుపుతుందన్నారు. విద్యార్థులు వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాఠశాల ఖ్యాతిని నిలబెట్టాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురు వులను గౌరవిస్తూ, క్రమశిక్షణతో చదవి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు బాల్యం నుండే తమ మేధస్సును దేశాభివృద్ధికి, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# మామిడి రైతులకు అవగాహన

**జనోదయ : మందమర్రి ఫిబ్రవరి: 21**



మామిడి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సాగు సమస్యల పరిష్కారానికి సింగెంట్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని మామిడిగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ మార్కెటింగ్ మేనేజర్ మృదుల, మేనేజర్ వినోద్, ఎస్ఓ రాజేష్ లు మాట్లాడారు. మామిడి రైతుల సాగు కష్టాలకు తమ సంస్థ మ οదుల ద్వారా పరిష్కారం ఉంటుందన్నారు. మామిడిలో పూత మాడటం, పిందె నల్లబడటం , రాలి పోవడం, తామర పురుగుల నివారణకు సింగెంట్ కంపెనీలో సిమోడిస్ అనే మందును 0.5.మీ లీ కలుపుకొని పిచికారి చేయడం వల్ల తెగులు తగ్గుతాయన్నారు. రైతులకు తమ సంస్థ మందుల పని తీరు, వాడే విధానం పై రైతులకోసం సలహాలు సూచనలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, మామిడి రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి యథాతథం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జనోదయ : మంచిర్యాల**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యథాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

## జర్నలిస్టు మహేష్‌ను పరామర్శించిన దౌల్తాబాద్ జర్నలిస్టులు



**జనోదయ : దౌల్తాబాద్**

మిరుదొడ్డి మండలంలోని లింగుపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు కిచ్చని మహేష్ తండ్రి గంగయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల దౌల్తాబాద్ మండల జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శనివారం దౌల్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొల్లపల్లి నగేష్, గౌరవ అధ్యక్షులు సంతోష్,ఉపాధ్యక్షులు కావేటి బాబు, సభ్యులు అజయ్, దప్పు శ్రీనివాస్, బొల్లం రాజేష్ తదితరులు కలిసి జర్నలిస్టు మహేష్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మహేష్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో తండ్రిని కోల్పోవడంకుటుంబానికి తీరని లోటు అని పేర్కొంటూ, మహేష్‌కు జర్నలిస్టుల సంఘం తరఫున అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పైపు లైన్ల మరమ్మతులు

**జనోదయ మందమర్రి ఫిబ్రవరి 21:**

మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో సరఫరా చేయనున్న తాగు నీటి పైపు లైన్ల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మున్సిపల్ డిఈ ఎం సుమతి లు తెలిపారు. పట్టణంలోని రామకృష్ణాపూర్ (వి), భాగ్యనగర్ కాలనీ, స్టేషన్ రోడ్, ఆర్.కె.-1, సుభాష్ నగర్ ప్రాంతాలలో మెజర్ పైప్‌లైన్ లీకేజీల పను లను శనివారం పరిశీలించారు. పైప్ లైన్ దెబ్బతిని 15 రోజులుగా పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరాలో అంతరాయం కలిగిందన్నారు. పైపు లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు వారం రోజుల్లో పూర్తవుతాయని స్పష్టం చేశారు. ఆయా వార్డ్ ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా, వాటర్ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు. వార్డ్ ప్రజలు సహకరించాలని కోరారు.



# శేరిలింగంపల్లి డివిజన్‌లో విగ్రహ ప్రాణ ప్రతిష్ట

**మహోత్సవంలో పాల్గొన్న..ప్రముఖ బిల్డర్ రాఘవరావు, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**జనోదయ శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21** : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిరిడి సాయినాథుడు, మార్కండేయ స్వామి, సంతాన నాగదేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణం ప్రాంతీయ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. భక్తి, ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సక్రమంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ మహోత్సవంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, బద్దం కొండల్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రీకళతో పాటు కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు 'సంత్ సేవాలాల్'

**-రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**-సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవం లో పాల్గొన్న మంత్రి**

**-బంజారా మహిళ లతో కలిసి నృత్యం చేసిన మంత్రి**

**-బంజారాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకారం అందిస్తా**

**-విగ్రహ దొంగలను అరెస్టు చేయాలని ఏసీపీకి ఆదేశించిన మంత్రి**

**-బంజారా కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేస్తం**

**-పీడీత ప్రజల ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ -మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) ఫిబ్రవరి 21 :**

పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ కొని యాడారు. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19వ డివిజన్ కాశీబుగ్గలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పా ల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం డి టి డి ఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్ర మంలో మంత్రి మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయనను జగదాంబ మాత అంశంగా బంజా రాలు భావిస్తారని తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశా రని ఆయన చేసిన సామాజిక సేవ లు సంస్కరణలు అనేకం అని సేవా లాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయు డని ఆ కాలంలో ఉన్న మూఢనమ్మ కాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని జీవ హింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానం ధూమపానం మనిషి తో పాటు గా కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్ సూచించారని వందల సంవత్సరాల క్రితమే మహిళలకు సమాన గౌర వం ఇవ్వాలని వారిని గౌరవించా లని ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ఆయుర్వేదం పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రకృతి వైద్యం తో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించా రని అన్నారు. మహిళలు, పీడిత వర్గాల సమానత్వం కోసం సేవా లాల్ మహారాజ్ చేసిన కృషి భావి తరాలకు స్ఫూర్తిదాయకం ఆచరణీ యమని, బంజారా బిడ్డల ఆత్మగౌ రవాన్ని నిలబెట్టి, వారి అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. సత్యం, అహిం స, మానవత్వం, సమానత్వానికి




ఉన్నతమైన నైతిక విలువల సందే శాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమా జంలో నూతన చైతన్యాన్ని నింపార ని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు చూపిన శాంతి మార్గాన్ని, ఆయన బోధించిన జీవన విలువలను మన సారా స్మరించుకుందామని మంత్రి పిలుపునిచ్చారు.నగరంలో బంజా రాల కోసం సంత్ సేవాలాల్ ఆల య నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్ట నున్నట్లు ఇందుకోసం జిల్లా కలెక్టర్, మేయర్ లతో చర్చించి ఏర్పాటు కు సహకరిస్తామని అన్నారు. కమ్యూని టీ హాల్ నిర్మాణ క్రమంలో అక్కడే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్ర హం ఏర్పాటు చేస్తే బాగుంటుంద ని, బంజారాలకు గిరిజనులకు రెం డు పడకల గదుల ఇళ్ళను అంద జేయడానికి బంజారా ప్రతినిధులు రాతపూర్వకం గా వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామని, గతం లో ఖమ్మం రోడ్డు ప్రాంతంలో దొం గిలించబడ్డ విగ్రహంకు సంబం ధించి అట్టి చర్యకు పాల్పడిన వారి




పై చర్యలు చేపట్టాలని ఏ సి పి ను ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. నగర మేయ ర్ గుండు సుధారాణి మాట్లాడు తూ.. సేవాలాల్ జయంతిని ప్రభు త్వం అధికారికంగా నిర్వహించడం అభి నందనీయం అని, సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారు సంపద కంటే సంస్కా రం ముఖ్యమని,అధికారం కంటే ఆదర్శం ప్రధానమని సూచించారని మేయర్ అన్నారు. ఈ సందర్భంగా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధు లను బంజారాల సంప్రదాయ తలపాగా లను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో జయంతి నిర్వహణ కమిటీ చైర్మన్ భూక్య మోతీలాల్ నాయక్, కార్పొరే టర్ లు పోశాల పద్మ, ఓని స్వర్ణల త భాస్కర్, వస్కుల బాబు, బాల్నే సురేష్, చింతాకుల అనిల్ కుమార్, బసవరాజు కుమారస్వా మి, ఆర్ డి ఓ సుమ, ఏసిపి శుభం, ట్రైనీ ఐపిఎస్ మనీషా, కాం గ్రెస్ జిల్లా నాయకులు గోపాల నవీ న్ రాజ్, లాల్, తిరుపతి, వినేష్, లోక్ నాయక్, ఈర్య, విజయ్, మల్సూర్, సజ్జ న్, ఉదయ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

---

# దివ్యాంగ చిన్నారుల విజయాలు స్ఫూర్తిదాయకం

**మండల విద్యా శాఖ అధికారి రాథోడ్ రమేష్**

**జనోదయ , ఉమ్మడి ఆదిలాబాద్**

మంచిర్యాల జిల్లా మందమర్రి దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని వారి ప్రతిభకు నిదర్శ నం అని మండల విద్యాశాఖ అధి కారి రాథోడ్ రమేష్ తెలిపినారు. హైదరాబాద్ నగరంలోని గవర్న మెంట్ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ దోమలగూడలో ఈ నెల 17 వ తేదీన దివ్యాంగ విద్యార్థుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మందమర్రి కి చెందిన విద్యార్థి. (పి, వర్ధన్‌దేశ్ ) విశేష ప్రతిభను కనబరిచి పథకం సాధించాడు.రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించిన దివ్యాంగ చిన్నారులకు మందమర్రి భవిత కేంద్రం నందు ఈ రోజున ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అభినం దించారు. ఈ సందర్భంగా విజేత లకు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో ఎలా రాణించాలో ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి స్ఫూర్తి దాయకమైన సూచనలు చేశారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో మంచి ర్యాల జిల్లాకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకం సాధించడం గర్వకారణం అని అన్నారు శారీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీలలో పాల్గొని విజయాలు సాధిం చడం ఆదర్శప్రాయం అని అన్నారు దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు ఈ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం



దించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయి అన్నారు ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు విద్యతో పాటు క్రీడాల్లోనూ రాణిం చేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని వరన్ దేశ్ ద్వితీయ బహు మతి సాధించింది. రన్నింగ్, క్యారం బోర్డ్, ఆటల పోటీలలో గెలుపొం దిన మరియు పాల్గొన్న దివ్యాంగ చిన్నారులకు ఈ రోజున మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మెడల్ నీ, ప్రశంసా పత్రమును అందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాధికారి రమేష్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉమాదేవి,భీం పుత్ర శ్రీనివాస్, లలి త,రవి, మంజుల, రజిత లు పాల్గొ న్నారు , ప్రత్యేక ఉపాధ్యా యులైన( ఐ ఈ ఆర్ పి )సరిత శంకర్‌లు, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.



## నకిలీ లేబుల్స్ ఉపయోగించిన కిరణ్ గౌడ్‌పై కేసు

**పట్టణ ఎస్సై తిరుపతి**

**జనోదయ,మంచిర్యాల, ఫిబ్రవరి 21:**

మంచిర్యాల జిల్లా పట్టణంలో గత నెల 25.01.2026 రోజున పాత మంచిర్యాల్‌లోని పిఎస్ బేకరీలో నిజా బాద్‌కు చెందిన కిరణ్ గౌడ్ అనే వ్యక్తి ఆర్కే క్వాలిటీ బెస్ట్ క్వాలిటీ అనే బ్రాండ్ పేరుతో తన సొంతంగా త యారుచేసిన బేకరీ పదార్థములు మరియు బ్రెడ్ పదార్థ ములు అమ్మడం జరిగింది. అయితే దీనిపై మెట్పల్లి కిషన్ రావు అనే వ్యక్తి తమ యొక్క కంపెనీ లేబుల్ మరియు బ్రాండ్ ని ఉపయోగించి తన సొంతంగా తయా రు చేసిన పదార్థములను తమ లేబుల్ మీద అమ్మడం తో సదరు వ్యక్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా నిజా మాబాద్ కు చెందిన కిరణ్ గౌడ్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అతనిని శనివారం అరెస్టు చేయడం జరిగిందని పట్టణ ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# టీ20 ప్రపంచకప్ టోర్నీ..సఫారీలతో సై

## నేడు భారత్‌తో సూపర్-8 పోరు

**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్‌లో భారత్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఆదివారం మొతెరా స్టేడియం వేదికగా టీమ్ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య సూపర్-8 మ్యాచ్ జరుగనుంది. గ్రూపు దశలో ఓటమి ఎరుగని ఇరు జట్లు అమీతుమీ తేల్చుకునేందుకు సై అంటున్నాయి. మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్లలో ముందంజలో ఉన్న భారత్, దక్షిణాఫ్రికా సమవుజ్జీలుగా బరిలోకి దిగుతున్నాయి. గత ఎడిషన్‌లో ఫైనల్లో తమకు ఎదురైన ఓటమికి దీటైన ప్రతీకారం కోసం సఫారీలు కసిమీదుంటే పొట్టి ఫార్మాట్‌లో టీమ్ఇండియా ఎదురన్నదే లేకుండా దూసుకెళుతున్నది.దీనికి తోడు కొట్టిన పిండ లాంటి సొంత ఇలాఖాలో జరుగుతున్న మెగా టోర్నీలో కచ్చితంగా కప్ కొట్టాలన్న పట్టుదలతో ఉన్న సూర్యకుమార్‌యాదవ్ నేతృత్వంలోని భారత్ అందుకు తగ్గట్లు పావులు కదుపుతున్నది. అమెరికాతో తొలి మ్యాచ్ నుంచి మొదలుపెడితే నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్‌తో ప్రతీ మ్యాచ్‌లో మనోళ్లు సమష్టి ప్రదర్శన కనబరిచారు. టాపార్డర్ నిలకడలేమి ప్రదర్శిస్తున్నా మిడిలార్డర్, లోయార్డర్ బ్యాటింగ్‌తో పోరాడే స్కోర్లు సాధ్యమవుతున్నాయి. బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్, హార్దిక్ పేస్ దళాన్ని ముందుకు నడిపిస్తుంటే..వరుణ్ చక్రవర్తి, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్ పరిస్థితులకు తగ్గట్లు ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు సమతూకంగా కనిపిస్తున్న దక్షిణాఫ్రికాను కూడా తక్కువ అంచనా వేసేందుకు భారత్ ప్రయత్నించకపోవచ్చు.గ్రూపు దశలో సఫారీలు అహ్మదాబాద్‌లోనే మూడు మ్యాచ్‌లు ఆడటం వారికి కలిసొచ్చే అంశం కానుంది. బ్యాటింగ్‌లో కెప్టెన్ మార్క్‌రమ్, డికాక్, రికల్టన్, బ్రెవిస్, మిల్లర్‌లో ఏ ఒక్కరు కుదురుకున్నా.. టీమ్ఇండియా బౌలర్లకు అగ్నిపరీక్షే అవుతుంది. బౌలింగ్‌లో రబాడ, ఎంగ్డీ, మహారాజ్, బాశ్, యాన్సెన్ చెలరేగితే మన బ్యాటర్లకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. పొట్టి ఫార్మాట్‌లో వరుసగా 12 విజయాలతో జోరుమీదున్న భారత్‌ను అడ్డుకోవాలంటే సఫారీలు శక్తికి మించి పోరాడాల్సిన పరిస్థితి. మొత్తంగా సూపర్-8లో మూడింటికి మూడు మ్యాచ్‌లు గెలిచి సెమీస్ బెర్తు ఖరారు చేసుకోవాలని ఇరు జట్లు కృత నిశ్చయంతో ఉన్నాయి. ఈనేపథ్యంలో ఇరు జట్ల మధ్య సండే బ్లాక్‌బస్టర్ అభిమానులను అలరించడం ఖాయంగా కనిపిస్తున్నది.మెగాటోర్నీలో టీమ్ఇండియా టాపార్డర్ బ్యాటింగ్ మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రపంచకప్‌నకు ముందు సూపర్ ఫామ్‌తో విజృంభించిన అభిషేక్‌శర్మ హ్యాట్రిక్ డక్ ఔట్లతో ఘోరంగా నిరాశపరిచాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే పరుగుల ఖాతా తెరువకుండానే ప్రత్యర్థికి వికెట్ సమర్పించుకుంటున్నాడు. సఫారీలతో సూపర్-8 పోరులోనైనా ఖాతా తెరుస్తాడా అన్నది ఆసక్తికరంగా మారింది. భారీ అంచనాలు పెట్టుకున్న హైదరాబాదీ తిలక్‌వర్మ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోతున్నాడు.ఇప్పటి వరకు 120 స్ట్రైక్‌రేట్‌కు పరిమితమైన తిలక్ దూకుడుగా ఆడలేకపోతున్నాడు.



కీలకమైన మూడో నంబర్‌లో వచ్చే తిలక్ భారీ షాట్లు ఆడటంలో విఫలమవుతున్నాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 202 స్ట్రైక్‌రేట్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడు. మిడిలార్డర్‌లో శివమ్ దూబె టచ్‌లోకి రాగా, హార్దిక్ పాండ్యా, రింకూసింగ్ బ్యాట్లు ఝులిపించాల్సి ఉంది.సుందర్ స్థానంలో అక్షర్‌పటేల్ రావడం ఖాయంగా కనిపిస్తుండగా, పిచ్‌ను దృష్టిలో పెట్టుకుని అర్ష్‌దీప్‌సింగ్ స్థానంలో కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకునే చాన్స్ ఉంది. అంతకుమించి మార్పులేమి ఉండకపోవచ్చు.

# టారిఫ్‌లపై మారని ట్రంప్

**సుప్రీం కోర్టుపై కయ్యానికి కాలు దువ్వుతున్న వైనం**

**తొలుత 10..ఆపై కొన్ని గంటలకే 15 శాతానికి పెంపు ప్రకటన**

**తక్షణం అమలులోకి అన్న అగ్ర నేత**

**సుప్రీం కొట్టివేత తీర్పును క్షుణ్ణంగా పరిశీలించామని వెల్లడి**

**న్యూఢిల్లీ:** సుప్రీం కోర్టుతో బస్తీమే సవాల్ అన్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాలు దువ్వుతున్నారు. దిగుమతి సుంకాలు చట్ట విరుద్ధమంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా ట్రంప్ వైఖరి మారలేదు. 'మీరిచ్చిన తీర్పు నన్నేమీ చేయలేదు' అన్న తీరులో సుప్రీం కోర్టు జడ్జిమెంట్ వచ్చిన కొన్ని గంటల్లోనే పలు దేశాలపై 10 శాతం ప్రపంచ సుంకం విధిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించిన ఆయన తాజాగా దాన్ని 15 శాతానికి పెంచుతున్నట్టు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పును పూర్తిగా పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. ఇవి తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన ప్రకటించారు. ఆయా దేశాలపై 10 శాతం విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ఓవల్ ఆఫీసులో ఇప్పుడే సంతకం చేశానని, ఇవి తక్షణమే అమలులోకి వస్తాయని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో శుక్రవారం తెలిపారు.వాణిజ్య చట్టం, 1974 లోని సెక్షన్ 122 కింద 10 శాతం ప్రపంచ సుంకాన్ని విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. అయితే ఏమనుకున్నారో ఏమో 10 శాతం కాదు 15 శాతం పన్నులు విధిస్తున్న ట్టు ఆ తర్వాత కొన్ని గంటలకే ప్రకటించారు. ట్రూత్ సోషల్‌లో చేసిన పోస్ట్‌లో దశాబ్దాలుగా అమెరికాను దోచుకున్నాయని తాను ఆరోపించిన దేశాలకు అధిక రేటు వర్తిస్తుందని ఆయన చెప్పారు. సుంకాలపై ఇటీవలి సుప్రీం కోర్టు నిర్ణయానికి ప్రతిస్పందనగా ఈ చర్యను రూపొందించినట్టు ఆయన తెలిపారు. రాబోయే నెలల్లో సుంకాలపై మరిన్ని చర్యలు తీసుకోనున్నట్టు ఆయన సూచించారు.ట్రంప్ విధించిన అత్యవసర సుంకాలను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ భారత్‌కు ఎటువంటి మార్పులు ఉండబోవని ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. భారత్–అమెరికా ఇటీవల తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం గతంలో విధించిన 50 శాతం ప్రతీకార సుంకాలను తొలగించి దాని స్థానంలో 18 శాతం సుంకాలను భారత్‌పై విధించింది. అయితే, ట్రంప్ ప్రభుత్వం విధించిన ప్రతీకార సుంకాలను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేయడంతో భారతీయ వస్తువులపై విధించిన సుంకాలు రద్దయిపోయినట్లుగా భారత్ భావించింది. కాని ట్రంప్ తాజాగా భారత్‌తో సహా అన్ని దేశాలపై కొత్తగా 10 శాతం ప్రపంచ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. సెక్షన్ 232(జాతీయ భద్రత), సెక్షన్ 301(అన్‌ఫేర్ ట్రేడ్) కింద ఈ సుంకాన్ని విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వస్తుందని చెప్పారు.

**భారత్ చెల్లిస్తుంది.. మేం చెల్లించం**

అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఓ వార్తాసంస్థ అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ అందులో ఎటువంటి మార్పులు ఉండబోవని స్పష్టం చేశారు. వాళ్లు(భారత్) సుంకాలు చెల్లిస్తారు. మేము సుంకాలు చెల్లించం అని ట్రంప్ వివరించారు. ఇప్పటికే విధించిన తమ సాధారణ సుంకాలపైన అదనంగా 10 శాతం ప్రపంచ సుంకాన్ని విధిస్తూ జారీ చేసిన ఉత్తర్వుపై సంతకం చేయనున్నానని ట్రంప్ వెల్లడించారు. మరొక ఉత్తర్వును అమలు చేసే వరకు కొత్తగా విధించిన 10 శాతం సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు ధ్రువీకరించారు. అయితే భారత్‌పై మొత్తం ఎంత శాతం సుంకాలు విధిస్తారో ఇంకా స్పష్టత రాలేదు.




**పరిణామాలను అధ్యయనం చేస్తున్నాం: భారత్**

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం విధించిన సుంకాలను చట్టవిరుద్ధమని కొట్టివేస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై భారత ప్రభుత్వం ప్రాథమికంగా స్పందించింది. వాటి పర్యవసానాల కోసం పరిణామాలను అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ శనివారం తెలిపింది.

## 6 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పూర్తి

**గుజరాత్‌లో 68 లక్షల ఓటర్ల తొలగింపు**



**న్యూఢిల్లీ:** ఆరు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది.తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐర్ ప్రక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81, 065కు తగ్గింది.ఇతర రాష్ట్రాల్లోనూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46, 56,215 నుంచి 5,15, 19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87, 30, 914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58, 040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.

# రసాయన ఎరువులను తగ్గించి వాడాలి

**అధికంగా వాడటం వలన భూసారం దెబ్బతింటుంది**

**నాణ్యమైన పంటతో అధిక ధరలను పొందవచ్చు**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**జనోదయ, వరంగల్, ఫిబ్రవరి 21:** రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, లేదంటే భూసారం దెబ్బతిని పంటలు పండే పరిస్థితి ఉండదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. శనివారం నల్లబెల్లి మండలం కొండాయిలపల్లి గ్రామంలో మిర్చి రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ...మిర్చి సాగు చేసిన రైతులు కోత అనంతరం మార్కెట్ తీసుకువచ్చేటప్పుడు తేమ లేకుండా చూసుకోవాలని సూచించారు.కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ...వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు రైతులు మిరప పంట తీసుకువచ్చేటప్పుడు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా నాణ్యమైన సరుకును తీసుకు వచ్చినట్లయితే మార్కెట్లో మంచి ధర పలకడానికి అవకాశం ఉంటుందన్నారు. రకాల వారీగా ధరలను కూడా ఎలక్ట్రానిక్ బోర్డుల పైన డిస్ ప్లే అయ్యే విధంగా ఏర్పాటు చేస్తారని అన్నారు. రైతులు ధర విషయంలో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, నాణ్యమైనటువంటి మిర్చిని మార్కెట్ కి తీసుకురావాల్సిందిగా కోరారు. రైతులు మిర్చిని మార్కెట్లకు తీసుకువచ్చే ముందు సూచనలు పాటించవలసిందిగా సూచించారు. నాణ్యత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని మిర్చి బస్తాలను 49 కిలోల లోపు భర్తీ చేసి తీసుకు రావాలని,తేమతో కూడిన మిర్చిని అమ్మకమునకు మార్కెట్‌కు తీసుకువచ్చినట్లైతే మిర్చి రంగు మారి కాయ నాణ్యత లోపిస్తుందని అన్నారు. అటువంటి మిర్చి సరైన ధర రాక రైతు ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున మిర్చిలో తేమశాతం 10 నుండి 12 శాతం ఉండే విధంగా చూసుకుని తీసుకురావాలి అని అన్నారు.



## హీలింగ్ క్యాపిటల్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

నుంచే తెలంగాణలో అభివృద్ధి చేసేలా దార్శనికతతో కూడి న అడుగులు వేస్తున్నామన్నారు. అందులో భాగంగానే... ఏఐ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్స్ వర్సిటీ, జీనోమ్ వ్యాలీ విస్తరణ, డేటా మౌలిక సదుపాయాల అభివృద్ధి, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి హెల్త్ ప్రొఫైలింగ్, మెడికల్ టూరిజం పాలసీ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్‌కు శ్రీకారం చుట్టా మన్నారు. సైన్స్, డేటా, హ్యూమానిటీ కలిసి పనిచేసినప్పుడే సమాజానికి నిజమైన మేలు జరుగుతుందన్నారు. అందుకోసం... పరిశోధకులు, వైద్యులు, సాంకేతిక నిపుణులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరముందన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తమ ప్రభు త్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని పరిశోధకులను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో ్రాఎఖూజు బోర్డు ఛైర్మన్ స్టీఫెన్ బాఫోర్డ్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ సర్వేష్ సింగ్, ఐటీ అడ్వైజర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.